www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 174 | హైదరాబాద్ | గురువారం | 16-10-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## మావోయిస్టు అగ్రనేత ఆశన్న రాక..
## జగ్దల్‌పూర్‌లో పిన్‌డ్రాప్ సైలెన్స్

**సిద్దిపేట పవర్, హైదరాబాద్ :**



'ఆపరేషన్ కగార్'తో కకావికలం అవుతోన్న మావోయిస్టు పార్టీకి దెబ్బమీద దెబ్బ తగులుతోంది. ఇప్పటికే ఆ పార్టీ అగ్రనేత, పోలిట్ బ్యూరో మెంబర్ మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి, 61 మంది కేడర్‌తో మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. ఆ విషయం మరువక ముందే తాజాగా మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేశ్, 70 మంది పార్టీ కేడర్లు రేపు ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ సమక్షంలో ఆయుధాలతో సరెండర్ కానున్నారు. అయితే ఇప్పటికే ఆశన్న టీమ్ రెండు ప్రత్యేక బస్సుల్లో జగ్దల్‌పూర్‌కు చేరుకుంది. దీంతో నిత్యం ఎన్‌కౌంటర్లతో దద్దరిల్లే ఆ ప్రాంతంలో పిన్‌డ్రాప్ సైలెన్స్ చోటుచేసుకుంది. రాత్రికి అక్కడే బస చేశాక ఉదయం 11 గంటలకు సీఎం ప్రెస్‌మీట్‌లో సీఎం విష్ణుదేవ్ సాయ్‌కి ఆశన్న టీమ్ తమ ఆయుధాలు అందజేసి జనజీవన స్రవంతిలో కలువనున్నారు.

## పొదుపు పండుగ వేడుకలకు
# ప్రధాని రాక

సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ వేడుకల్లో పాల్గొననున్న ప్రధాని మోదీ

భారీ బహిరంగ సభకు బ్రహ్మాండమైన ఏర్పాట్లు

రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి

పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్న ప్రధాని


శ్రీశైల దివ్యక్షేత్రంలో మహాదేవుణ్ణి దర్శించుకోనున్న ప్రధాని మోదీ

ప్రధాని పర్యటన ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నిరంతర పర్యవేక్షణ

వారం రోజుల నుంచి కర్నూలులో మకాం వేసిన మంత్రులు

కర్నూలు, నంద్యాల జిల్లాల్లో గురువారం ప్రధాని పర్యటన

**అమరావతి, సిద్దిపేట పవర్ :**



జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ధరల భారాన్ని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేపడుతోంది. జీఎస్టీ సంస్కరణల నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రచార కార్యక్రమాన్ని పండుగలా జరుపుతోంది. దసరా నుంచి దీపావళి వరకు సూపర్ జీఎస్టీసూపర్ సేవింగ్స్ పేరుతో ఈ ప్రచారాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర ప్రజలపై సుమారు రూ. 8 వేల కోట్ల మేర భారం తగ్గుతుందని ఓ అంచనా. ఈ క్రమంలో ప్రధాని తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేపడుతోంది. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు గురువారం ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి రానున్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సమీపంలో జరిగే బహిరంగ సభలో ప్రధాని పాల్గొననున్నారు. అలాగే సభకు వచ్చే ముందు శ్రీశైలం దివ్యక్షేత్రానికి వెళ్లి ..మిగతా 2లో




# నేను నా తోవ్వ వెతుక్కుంటున్నా

ప్రజల వద్దకే వెళ్లి వారినే అడుగుతా

ప్రజల్లో మమేకం

కావడం ద్వారా దారివేస్తా

జాగృతి జనం బాట చేపట్టిన కవిత

పోస్టర్ ఆవిష్కరణలో

సంచలన విషయాలు వెల్లడి

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్:**

జాగృతి జనం బాట పేరుతో కల్వకుంట్ల కవిత తెలంగాణలోని జిల్లాల్లో యాత్ర చేసేందుకు సిద్ధమయ్యారు. ఓ రకంగా ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా జాగృతిని తీసుకుని వెళ్లే ప్రయత్నంలో ఉన్నారు. అలాగే ఇది బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా చేస్తున్న దండయాత్రగానే చూడాలి. ఈ సందర్భంగా బుధవారం నాడు యాత్రపై మీడియాతో కవిత మాట్లాడుతూ.. నాలుగు నెలల పాటు యాత్ర ఉంటుందని.. ప్రతి జిల్లాల్లో రెండు రోజులు ఉంటామన్నారు. జిల్లాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడతామని చెప్పారు. జాగృతి జనం బాట పోస్టర్‌ను కవిత విడుదల చేశారు. పోస్టర్‌పై తెలంగాణ తల్లి, జయశంకర్ ఫోటోలు ఉన్నాయి. కేసీఆర్ ఫోటో లేకుండానే కవిత పోస్టర్‌ను విడుదల చేశారు. అంతేకాకుండా కేసీఆర్ ఫోటో తీసేయడానికి కారణాలు కూడా కవిత మీడియా సమావేశంలో చెప్పుకొచ్చారు. సామాజిక తెలంగాణ కోసం ఏం చేయాలనే విషయాలను ప్రజల నుండే తెలుసుకుంటామన్నారు. సామాజిక తెలంగాణ అంటే నినాదం కాదు విధానమని వివరించారు. తాము ఉన్నన్ని రోజులు సామాజిక ..మిగతా 2లో



## 'లంకల'కే జూబ్లీహిల్స్ టికెట్

ప్రకటించిన హైకమాండ్

టికెట్ల కేటాయింపుపై

వీడిన ఉత్కంఠ

నిరాశలో ఆశావహులు

కిషన్ రెడ్డి, టీడీపీతో

సంబంధాలు కలిసొస్తాయా?

ఆలస్యంగా అభ్యర్థిని ప్రకటించడం

మైనస్ అవుతుందా?

03

## భారీ స్థాయిలో నామినేషన్లు..
## ఇప్పటి వరకు ఎన్నంటే..?

మూడో రోజు 13 నామినేషన్లు

దాఖలు కాగా ఇప్పటి వరకు

30 మంది అభ్యర్థులు

35 నామినేషన్లు దాఖలు

నియోజకవర్గంలో 3,98,982 మంది ఓటర్లు,

2,07,367 పురుషులు,

1,91,530 మంది మహిళా ఓటర్లు

03




## ఎన్నికల్లో పోటీ చేయట్లేదు..

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ప్రశాంత్ కిశోర్

పార్టీ సంస్థాగత పనులకే పరిమితం అవుతానని స్పష్టీకరణ

తేజస్వి యాదవ్ కంచుకోట రాఘోపూర్‌పై పీకే పూర్తిస్థాయి గురి

అమేథీలో రాహుల్‌కు పట్టిన గతే తేజస్వికి పడుతుందని వ్యాఖ్య

కులం చూసి ఓటేయొద్దంటూ ప్రజలకు ప్రశాంత్ కిశోర్ హితవు



**నేషనల్ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

ఎన్నికల వ్యూహకర్త నుంచి రాజకీయ నాయకుడిగా మారిన జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ (పీకే) సంచలన ప్రకటన చేశారు. నవంబర్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని ప్రకటించారు. అయితే, ఆర్జేడీ నేత, ..మిగతా 2లో



## గెలుపోటములు సహజం

ఓడిపోయిన వారికి టికెట్

ఇవ్వకూడదనే రూల్ ఏం లేదు

టికెట్ ఇవ్వనోళ్లకు ఎలాంటి

అన్యాయం జరగలేదు

జూబ్లీహిల్స్ లో

డోర్ టూ డోర్ ప్రచారం చేస్తాం

టీడీపీ కేడర్ మద్దతిస్తుందని

భావిస్తున్నా

బీసీ రిజర్వేషన్ల బంద్ కు

సంపూర్ణ మద్దతు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

రాంచందర్ రావు

03

# పదేళ్ల అభివృద్ధికి..
# రెండేళ్ల అరాచకానికి మధ్య పోరు

జూబ్లీహిల్స్‌లో సునీత నామినేషన్`లో పాల్గొన్న కెటిఆర్

జూబ్లీహిల్స్ నుంచి బిఆర్ఎస్ విజయయాత్ర అన్న కెటిఆర్



**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్:**

జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న ఎన్నిక పార్టీలు, ఇద్దరు వ్యక్తుల మధ్య జరుగుతున్న ఎన్నిక కాదని.. పదేండ్ల అభివృద్ధి, పాలనకి.. రెండు సంవత్సరాల అరాచక పాలనకి మధ్య జరుగుతున్న ఎన్నిక అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. పదేళ్ల రైతుబంధు పాలనకు, రెండు సంవత్సరాల రాక్షస పాలనకి మధ్య జరుగుతున్న ఎన్నికగా పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లో ఆడబిడ్డ గెలుపు కోసం రాష్ట్రంలోని కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలు ఎదురు చూస్తున్నారని.. ఆమె గెలుపుతోనైనా ప్రభుత్వం ఆడబిడ్డలకు ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.2500 ఇస్తుందని ఆశిస్తున్నారన్నారు. లక్షల మంది రైతన్నలు ఈమె గెలుస్తుందని ..మిగతా 2లో

## పుట్టెడు దుఖంలో ఉన్న
## ఆడబిడ్డను అవమానిస్తారా

మాగంటి సునీతను

అవమానించేలా

మంత్రులు

మాట్లాడుతారా

చిల్లర రాజకీయాలు

చేస్తున్న కాంగ్రెస్‌కు

బుద్ధి చెప్పాల్సిందే

కాంగ్రెస్, బిజెపిలు

రాష్ట్రానికి

చేసిందేమీ లేదు

మండిపడ్డ బిఆర్ఎస్

నేత హరీష్ రావు

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్:**

భర్తను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానించే విధంగా కాంగ్రెస్ మంత్రులు మాట్లాడటం దుర్మార్గమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా కాంగ్రెస్ సంస్కృతి అని విమర్శలు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజల ఆశీర్వాదంతో మాగంటి గోపీనాథ్ ..మిగతా 2లో





# నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా

**మొదటిపేజీ తరువాయి**

తెలంగాణ కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే గురువులన్నారు. పెద్ద పెద్ద నాయకులను కూడా ప్రజలు ఓడిరచి ఇంట్లో కూర్చోపెట్టారని గుర్తుచేశారు. ప్రజల దగ్గరికి వెళ్ళి సమస్యలు తెలుసుకుంటామని కవిత అన్నారు. కేసీఆర్ ఫోటో లేకుండానే యాత్ర చేస్తామన్నారు కవిత. కేసీఆర్ లేకుండా తెలంగాణ రాలేదని.. అయితే కేసీఆర్ ఫోటో పెట్టుకుంటే నైతికంగా కరెక్ట్ కాదని చెప్పుకొచ్చారు. 'నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా' అని అన్నారు కవిత. జాగృతి పెట్టినప్పుడు కూడా కేసీఆర్ ఫోటో పెట్టలేదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. జాగృతి పెట్టినప్పుడు జయశంకర్ ఫోటో పెట్టామన్నారు. కేసీఆర్‌కు పుట్టడం తన అదృష్టమని.. 'మా దారులు వేరే అయినప్పుడు నా లైన్ నేను తీసుకోవడం కరెక్ట్' అని అన్నారు. కేసీఆర్ ఒక పార్టీకి అధ్యక్షుడిగా ఉన్నారని.. ఆ పార్టీ నుండి తనను సస్పెండ్ చేశారని తెలిపారు. నైతికంగా కరెక్ట్ కాదనే కేసీఆర్ ఫోటో తీసేస్తున్నట్లు వెల్లడిరచారు. దుర్మార్గుల నుంచి చెట్టును కాపాడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశానని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. జాగృతి మొదటి నుంచి స్వతంత్రంగా పని చేసిందని.. కేసీఆర్ నుంచి ఒక్క ఆలోచన తీసుకోలేదన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత పార్టీతో జాగృతి అనుసంధానంగా పని చేసిందని వివరించారు. తన సస్పెన్షన్‌కు కారణాలను విశ్లేషించుకున్నానని తెలిపారు. పేగులు తెగేదాక తెలంగాణ కోసం కొట్లాడానని అన్నారు. భౌగోళిక తెలంగాణ సాధించుకున్నామని..సామాజిక తెలంగాణ సాధించుకోలేక పోయామని వ్యాఖ్యలు చేశారు. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడడం తప్పా అని ప్రశ్నించారు. ఏదో తప్పు మాట్లాడినట్టు చూపించి కుట్ర చేసి బయటకి పంపారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్న రంగం లేదన్నారు. అనేక సమస్యలు తెలంగాణను పట్టి పీడిస్తున్నాయన్నారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారాన్ని పక్కన పెట్టి ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే ఒక్క రూపాయి కూడా తేలేకపోతున్నారని విమర్శించారు. పది సంవత్సరాల్లో తెచ్చిన ఫలితాలు ఇప్పుడు అందడం లేదని కవిత వ్యాఖ్యలు చేశారు. 'పార్టీ వద్దనుకున్నాక పదవి ఎందుకు. చాలా క్లారిటీతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశా. రాజీనామా చేసిన తర్వాత కూడా ఆమోదించడం లేదు. రాజీనామా చేసిన తర్వాత కాంగ్రెస్ రాజకీయం ఏంటో? పార్టీ పెట్టాలో లేదో ఇప్పటికీ క్లారిటీ లేదు. ప్రజలతో మాట్లాడిన తర్వాత నిర్ణయం తీసుకుంటాను. ప్రజలే గురువులు. కాబట్టి ఏం చేయాలో వారినే అడుగుతా. కేసీఆర్‌కు మచ్చ రాకుండా ఉండాలనే ప్రయత్నం చేశాను. కానీ నన్ను ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దారులు వేసినప్పుడు ధైర్యం ఉండాలి. బనకచర్ల, గోదావరి జలాలు లాంటి అన్ని అంశాలను మాట్లాడుతాం. యూరియా నుండి బస్సుల దాకా అన్ని రంగాల్లో సమస్యలు ఉన్నాయి. జూబ్లీహిల్స్ చిన్న విషయం. ఉపఎన్నికతో జాగృతికి సంబంధం లేదు' అని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.

# పదేళ్ల అభివృద్ధికి.. రెండేళ్ల అరాచకానికి మధ్య పోరు

**మొదటిపేజీ తరువాయి**

ఆశిస్తున్నారని తెలిపారు.ఆ తర్వాతే తమకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేస్తుందని.. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, తర్వాత మోసపోయిన యువతి యువకులు ఎదురు చూస్తున్నానన్నారు. తమ ఇళ్లు కూలగొట్టిన అరాచకాలను చూసిన తర్వాత, ఈ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలవాలని, ఆ అరాచకాలు ఆగాలని హైదరాబాద్ నగర పేదలు కోరుకుంటున్నారన్నారు. మూతపడుతున్న బస్తీ దావఖానాలు, ఉచిత తాగునీరు ఆగిపోతున్న విషయాలు ప్రజలందరూ చూస్తున్నారని.. కాంగ్రెస్ పార్టీ ఒక ఇల్లు కూడా హైదరాబాదులో కట్టలేదని.. కేసీఆర్ కట్టిన హైదరాబాద్‌లో కట్టిన లక్ష ఇళ్లు, ఇచ్చిన ఇళ్ల పట్టాలు, ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అన్నీ కూడా హైదరాబాద్ నగర ప్రజలకు గుర్తుకు వస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ చేతిలో మోసపోయిన మైనార్టీలకు ఈ ఎన్నిక ఒక అవకాశంగా భావిస్తున్నారని.. ప్రభుత్వంలో ఒక్క మైనార్టీకి కూడా అవకాశం ఇవ్వకుండా దారుణంగా వారిని అవమానపరిచిన మైనార్టీలు, ఈ ఎన్నికను రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడానికి ఒక అవకాశంగా భావిస్తున్నట్లుగా చెప్పారు. తమకు ఇచ్చిన బీసీ డిక్లరేషన్, రిజర్వేషన్లు అన్నీ మోసమని, ఈ అంశంలో గుణపాఠం చెప్పడానికి రాష్ట్రవ్యాప్తంగా బీసీలు సిద్ధంగా ఉన్నారని.. దళితబంధు, అభయహస్తం అని చెప్పి మోసం చేసిన దళితులు కూడా ఆగ్రహంతో ఉన్నారని.. తమ అభ్యర్థికి అన్ని వర్గాల నుంచి మద్దతు వెల్లువెత్తుతున్నదని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ ఆధ్వర్యంలో మరోసారి పాలన రావడానికి, హైదరాబాద్ నగరంలో జరుగుతున్న ఈ ఉప ఎన్నిక పునాది కాబోతున్నదన్నారు. మరోసారి రాష్ట్రంలో గులాబీ పార్టీ జైత్రయాత్ర జూబ్లీహిల్స్ నుంచే ప్రారంభం కాబోతున్నదని.. అన్ని వర్గాల మద్దతుతో, అండతో మా పార్టీ అభ్యర్థి సునీత ఘన విజయం సాధించబోతున్నారన్నారు. రెండు సంవత్సరాల ఈ విఫల కాంగ్రెస్ ప్రభుత్వానికి, పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రతి ఒక్కరూ మా పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్‌లో ప్రతి ఒక్కరికి, నియోజకవర్గానికి విశేషమైన సేవలు అందించిన నాయకుడు గోపీనాథ్ అన్నారు. హైదరాబాద్ నగరంలో అన్ని నియోజకవర్గాల్లో మా పార్టీ గెలుపొందిందంటే, అప్పటి జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన గోపీనాథ్ కృషి కూడా ఉందని.. గోపీనాథ్ అకాల మరణంతో బాధపడుతున్న కుటుంబాన్ని అందరూ ఆదుకోవాలని పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ నిర్ణయించి, ఆయన సతీమణి సునీత గోపీనాథ్ గారికి టికెట్ కేటాయించడం జరిగిందన్నారు. సునీతకు సహాయం కోసం పార్టీ కీలక నాయకులంతా పనిచేయాలని కేసీఆర్ ఆదేశించారని.. అందరి ఆశీర్వాదాలతో సునీత ఎన్నికల్లో గెలువబోతున్నారని కేటీఆర్ స్పష్టం చేశారు.




# పొదుపు పండుగ వేడుకలకు ప్రధాని రాక

**మొదటిపేజీ తరువాయి**

జ్యోతిర్లింగ మూర్తి శివుణ్ణి, శక్తిపీఠంలో కొలువైన భ్రమరాంబిక దేవిని ప్రధాని మోదీ దర్శించుకుంటారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. 2024 ఎన్నికల తర్వాత అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కూటమి నేతృత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడిన తర్వాత ఏపీలో ప్రధాని విశాఖ, అమరావతి ప్రాంతాల్లో పర్యటించారు. గురువారం రాయలసీమ ప్రాంతంలో ప్రధాని పర్యటన జరగనుంది.

**జీఎస్టీ సంస్కరణలపై భారీ ప్రచారం... సభకు భారీ ఏర్పాట్లు**

జీఎస్టీ 2.0 నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ నుంచి భారీ ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమం చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఈ ప్రచారంలో భాగమైంది. మండల స్థాయి మొదలుకుని జిల్లా స్థాయి వరకు పెద్ద ఎత్తున జీఎస్టీ సంస్కరణలపై కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు రాష్ట్ర వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించారు. అలాగే వివిధ విద్యా సంస్థల్లో కూడా జీఎస్టీ సంస్కరణలపై రకరకాల పోటీలు నిర్వహించారు. వినియోగదారులకు జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే లబ్ధిని ఇంటింటికి తిరిగి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా... కూటమికి చెందిన మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు కూడా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించారు. యోగా డే సందర్భంగా ప్రభుత్వం ఏ స్థాయిలో ప్రచారం చేపట్టిందో... ఇప్పుడు సూపర్ జీఎస్టీసూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమాన్ని అంతే ప్రతిష్టాత్మకంగా తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. మండలాల వారీగా, జిల్లాల వారీగా జరుగుతున్న కార్యక్రమాల పర్యవేక్షణకు.. మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా ఓ డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసుకుని మరీ జీఎస్టీ సంస్కరణలపై ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం, కూటమికి చెందిన మూడు పార్టీలు చేపట్టాయి. ప్రస్తుతానికి 90 వేలకు పైగా ఈవెంట్లను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించారు. సూపర్ జీఎస్టీసూపర్ సేవింగ్స్ కార్యక్రమం సూపర్ సక్సెస్ అయిన క్రమంలో కర్నూలులో ప్రధాని హాజరు కానున్న భారీ బహిరంగ సభను అంతే సక్సెస్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసింది. వివిధ శాఖల సమన్వయంతో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా.. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది రాష్ట్ర ప్రభుత్వం. గత 15 రోజుల నుంచి వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు నిరంతరం కర్నూలు సభను మానిటర్ చేస్తున్నారు. సభకు వచ్చే వారికి భోజన సౌకర్యం మొదలుకుని... పార్కింగ్, సభలో సీటింగ్ ఏర్పాట్లు, మంచినీటి సరఫరా, తిరిగి వెళ్లేటప్పుడు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా... అసౌకర్యం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం భారీ ఎత్తున ఏర్పాట్లు చేసింది. ఇక ఉమ్మడి కర్నూలు జిల్లాల నుంచి భారీ ఎత్తున ప్రజలు ఈ సభకు వస్తారని అంచనా. లక్షలాది సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున దానికి తగ్గ ఏర్పాట్లు, బందోబస్తు చేపట్టారు. సభకు వచ్చే వారికి ప్రయాణ సౌకర్యం కల్పించారు. అలాగే భారీ బందోబస్తు చేశారు. సుమారు 1800 మంది బలగాలతో ప్రధాని సభకు బందోబస్తు పెడుతున్నారు. ఇక ట్రాఫిక్ జాంలు కాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్లు పెట్టారు.

**ముఖ్యమంత్రి మానిటరింగ్... మంత్రుల మకాం**

ఇక ప్రధాని పర్యటనను సూపర్ సక్సెస్ చేసేందుకు సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే ఉన్నారు. అలాగే జీఎస్టీ సంస్కరణలపై క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ప్రచారానికి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉన్నారు. సభకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు శ్రీశైల క్షేత్రాన్ని ప్రధాని సందర్శిస్తుండటంతో ఆ దేవాలయంలో ఏర్పాట్లను.. ప్రధాని దృష్టికి తీసుకురావాల్సిన అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ఎప్పటికప్పుడు చర్చిస్తూనే ఉన్నారు. ఇక కర్నూలు జిల్లాలో మంత్రులు దాదాపు వారం రోజుల నుంచి మకాం వేశారు. సభ ఏర్పాట్లపై దగ్గరుండి పర్యవేక్షించారు. శాఖల వారీగా బాధ్యతలు పంచుకుంటూ.. సమిష్టిగా సభకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించుకుంటూ వారం రోజుల నుంచి



కర్నూలులోనే ఉన్నారు మంత్రులు.

**రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న ప్రధాని**

కర్నూలు, నంద్యాల జిల్లాలో ప్రధాని పర్యటన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ భారీ ఎత్తున ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలను చేపట్టనున్నారు. మొత్తంగా రూ. 13,429 కోట్ల మేర అభివృద్ధి పనులకు మోదీ శ్రీకారం చుట్టనున్నారు. వీటిల్లో కొన్ని శంకుస్థాపనలు, కొన్ని ప్రారంభోత్సవాలు ఉండగా.. ఓ రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నారు ప్రధాని. రూ. 9449 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు చేస్తుండగా... రూ. 1704 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించనున్నారు. ఇక రూ. 2276 కోట్ల విలువైన ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నారు.

**అభివృద్ధి కార్యక్రమాల వివరాలివి:**

విద్యుత్ ట్రాన్సమిషన్ వ్యవస్థకు - శంకుస్థాపన - రూ. 2886 కోట్లు
ఓర్వకల్లుకొప్పర్తి పారిశ్రామిక కారిడార్ - శంకుస్థాపన రూ. 4922 కోట్లు
కొత్త వలస విజయనగరం మధ్య 4వ లైన్ - శంకుస్థాపన రూ. 493 కోట్లు
పెందుర్తి సింహాచలం నార్త్ మధ్య రైల్ ఫ్లైఓవర్ లైన్ - శంకుస్థాపన రూ. 184 కోట్లు
సబ్బవరంషీలానగర్ జాతీయ రహదారి శంకుస్థాపన రూ. 964 కోట్లు
రేణిగుంట కడప మదనపల్లె రోడ్డు ప్రారంభం రూ. 82 కోట్లు
కడప - నెల్లూరు చునియంపల్లి రోడ్డు ప్రారంభం - రూ. 286 కోట్లు
కనిగిరి బైపాస్ రోడ్ ప్రారంభం రూ. 70 కోట్లు
గుడివాడనూజెండ్ల వద్ద 4లేన్ల రోడ్డు ఓవర్ బ్రిడ్జి ప్రారంభం - రూ. 98 కోట్లు
కల్యాణదుర్గం రాయదుర్గం మొలకలమూరు రోడ్డు ప్రారంభం - రూ. 13 కోట్లు
పీలేరు నుండి కలసూర్ సెక్షన్ వరకు నాలుగు లేన్ల రోడ్ ప్రారంభం రూ. 593 కోట్లు
నిమ్మకూరులోని BELలో అడ్వాన్స్‌డ్ నైట్ విజన్ ప్రారంభం రూ. 362 కోట్లు
చిత్తూరులోని ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్ ప్రారంభం - రూ. 200 కోట్లు
కొత్తవలస -కొరాపుట్ రైల్వే డబ్లింగ్ పనులను జాతికి అంకితం - రూ. 546 కోట్లు
శ్రీకాకుళం అంగుల్ నాచురల్ గ్యాస్ పైప్‌లైన్ జాతికి అంకితం రూ. 1730 కోట్లు

**ప్రధాని పర్యటన ఇలా..:**

ఢిల్లీ నుంచి నేరుగా కర్నూలు ఎయిర్ పోర్టుకు ప్రధాని చేరుకుని అక్కడి నుంచి శ్రీశైల దేవస్థానానికి చేరుకుంటారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం ప్రధాన మంత్రి మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో కర్నూలు సభకు చేరుకుని సభలో పాల్గొంటారు. అనంతరం ప్రధాని హెలీకాప్టర్ ద్వారా కర్నూలు ఎయిర్ పోర్టుకు చేరుకుని.. ఢిల్లీకి తిరుగుపయనం అవుతారు.

# పుట్టెడు దుఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానిస్తారా

**మొదటిపేజీ తరువాయి**

గెలిచారని తెలిపారు. దురదృష్టవశాత్తూ గోపీనాథ్ చనిపోయారని... ఆ కుటుంబాన్ని జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలిపించాలని కోరారు. మాగంటి గోపీనాథ్‌కి పెళ్లికాని ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని పేర్కొన్నారు. భర్తను కోల్పోయిన భార్య, తండ్రిని కోల్పోయిన పిల్లలు ఎంతో దుఖంలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ సమయంలో కాంగ్రెస్ మంత్రులు మాగంటి సునీతని అవమానించే విధంగా నానా మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. విజ్ఞత మరిచి, విచక్షణ లేకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలు విజ్ఞులని.. మంచి, చెడులని ఆలోచిస్తారని తెలిపారు. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిపించాలని కోరారు హరీశ్‌రావు.బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ నుంచి పలువురు నేతలు బీఆర్ఎస్ లోకి చేరారు. హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు, కార్యకర్తలకి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఒక ఆడబిడ్డను ఆశీర్వదించాలనే పలువురు బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారని చెప్పుకొచ్చారు. రాష్ట్రానికి కాంగ్రెస్, బీజేపీ ఏం చేసిందనేది ఒకసారి ప్రజలు ఆలోచించాలని సూచించారు. తెలంగాణకి కాంగ్రెస్, బీజేపీ ద్రోహం చేశాయని విమర్శించారు హరీశ్‌రావు. కాంగ్రెస్, బీజేపీలు చెప్పేదొకటి, చేసేదొకటని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ మొహబ్బత్‌కి దుకాణ్ అని అంటారని.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అంటారని తెలిపారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతోంది ఏమిటి..?.. హైడ్రా పేరిట పేదవారి ఇళ్లు కూలగొట్టడం మొహబ్బత్ దుకాణ్ ఆ..? అని ప్రశ్నించారు. బడా బాబుల ఇళ్లు ఎందుకు కూలగొట్టడం లేదని నిలదీశారు. గరీబోళ్ల ఇల్లు కూలగొట్టి వేల కుటుంబాలను రోడ్డుమీదకి సీఎం రేవంత్‌రెడ్డి తెచ్చారని ధ్వజమెత్తారు. ఈ విషయంలో రేవంత్‌రెడ్డిని రాహుల్ గాంధీ ఎందుకు ప్రశ్నించడం లేదని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ బిహార్‌లో ఓటు చోరీ అంటున్నారని... జూబ్లీహిల్స్ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి మాత్రం ఓటు చోరీ చేస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో రేవంత్‌రెడ్డి ఓటు చోరీ




చేయకుండా నిజాయితీగా ఉండాలని చెప్పాల్సిన బాధ్యత రాహుల్ గాంధీకి లేదా అని ప్రశ్నించారు హరీశ్‌రావు. 'జూబ్లీహిల్స్‌లో భర్తను కోల్పోయిన సునీతని ఒడగొట్టాలని.. 20 వేల దొంగ ఓట్లను కాంగ్రెస్ కూడగట్టింది. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని అన్నారు. ప్రతి అక్కకు, చెల్లెకు కాంగ్రెస్ రూ.55,000 బాకీ పడిరది. జూబ్లీహిల్స్‌లో మహిళలకు ఒక్కొక్కరికీ రూ.55,000 ఇచ్చి రేవంత్‌రెడ్డి సర్కార్ ఓటు అడగాలన్నారు. వృద్ధులకు రూ.4,000 పెన్షన్ ఇస్తా అన్నారని.. ఇవ్వకుండా మోసం చేశారు. ఒక అవ్వకు, తాతకు రూ.44,000 రేవంత్‌రెడ్డి బాకీపడ్డారు. రేవంత్‌రెడ్డి చేసిందేముంది.. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టుడు తప్ప అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రతి బస్తీకి బస్తీ దవాఖాన పెట్టారు. హైదరాబాద్‌లో 350 బస్తీ దవాఖానాలని కేసీఆర్ ఏర్పాటు చేశారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాల్లో రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం మందులు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలో గర్భిణులు డెలివరీకి పోతే ప్రభుత్వ ఆస్పత్రిలో డెలివరీ చేసి కేసీఆర్ కిట్ ఇచ్చి ఆటోలో ఇంటికాడ దిగబెట్టాం. రేవంత్‌రెడ్డి సర్కార్‌లో బతుకమ్మ చీరలు, దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు ఇవ్వట్లేదు. కేసీఆర్ హయాంలో 20,000 లీటర్ల నీళ్లు ఉచితంగా ఇస్తే.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి నల్లా బిల్లు వసూలు చేస్తున్నారు. కేసీఆర్ హయాంలో గరీబోళ్లకి నీళ్లు ఉచితంగా ఇచ్చాం. భాగ్యనగరంలో నల్లా సమస్యలు పెరిగాయి. అధికారులు నల్లా బిల్లులు వసూలు చేస్తున్నారు. కాంగ్రెస్‌ని జూబ్లీహిల్స్ ఎన్నికలో ఓడిస్తేనే బుద్ధి వస్తుంది' అని హరీశ్‌రావు విమర్శించారు. 'తెలంగాణలో ఆరు గ్యారెంటీలని 100 రోజుల్లో అమలు చేస్తామని సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో చెప్పించారు. ఇప్పుడు ఆరు గ్యారెంటీలని పూర్తిగా అమలు చేయడం లేదు. జూబ్లీహిల్స్‌లో బీజేపీకి డిపాజిట్ రావడమే కష్టం. భర్తను కోల్పోయిన ఆడబిడ్డను మీరందరూ దీవించాలి. బీజేపీ సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అంటుంది. కానీ గోదావరి పుష్కరాలకు.. ఆంధ్రప్రదేశ్‌కి రూ. 100కోట్లు ఇచ్చి తెలంగాణకు గుండు సున్నా ఇచ్చింది. ఇది సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ ఎలా అవుతోంది..?. తెలంగాణ నీటిని దోపిడీ చేసే బనకచర్ల ప్రాజెక్టుకి బీజేపీ ప్రభుత్వం మద్దతిస్తోంది. అనుమతులు ఇస్తోంది. తెలంగాణకు ఏమి ఇస్తున్నారో బీజేపీ నాయకులు చెప్పాలి. దేశంలో 157 మెడికల్ కాలేజీలు ప్రకటిస్తే ఒక్క మెడికల్ కాలేజీని కూడా తెలంగాణకు ఇవ్వలేదన్నారు.

'తెలంగాణలో బీజేపీకి 8 ఎంపీలను గెలిపిస్తే.. రాష్ట్రానికి మీరు చేసిన మంచి ఇదేనా. గోధుమలకు రూ.2,585, వడ్లకు రూ.2,369 ఇస్తున్నారని... గోధుమలకు ఓ నీతి వడ్లకు మరో నీతి ఉంటుందా..?. అన్నారు. 2014లో బీజేపీ అధికారంలో వచ్చిన నాడు గోధుమలకు, వడ్లకు రూ.1400 మద్దతు ధర ఉండేది. గోధుమలకు మద్దతుధర పెంచి వడ్లకు పెంచకపోవడం తెలంగాణ రైతులకు అన్యాయం చేయడమేనన్నారు. కాంగ్రెస్‌కి నిజాయితీ ఉంటే బాకీ కార్డు పంపిస్తాం. మీరు పడ్డ బాకీని చెల్లించి జూబ్లీహిల్స్‌లో ఓటు అడగాలని పేర్కొన్నారు. తెలంగాణ గొంతు నొక్కడంలో కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే. కేసీఆర్ హయాంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగింది. ఆడపిల్ల పెళ్లికి కల్యాణలక్ష్మి, గర్భిణులకి కేసీఆర్ కిట్టు ఇచ్చాం. రూ.2000ల పెన్షన్ ఇచ్చి అవ్వాతాతల గౌరవం పెంచాం. షీటీమ్స్‌తో ఆడపిల్లల భద్రత పెంచాం. కాంగ్రెస్‌వి మొసలి కన్నీళ్లు, ఆపద మొక్కులు తప్పా ప్రజల సంక్షేమం పట్టదని విమర్శించారు.



# ఎన్నికల్లో పోటీ చేయట్లేదు..

**మొదటిపేజీ తరువాయి**

మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌ను ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా తేజస్వి కంచుకోట అయిన రాఘోపూర్ నియోజకవర్గాన్ని లక్ష్యంగా చేసుకుని ఆయన చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయ వాతావరణాన్ని వేడెక్కిస్తున్నాయి. "నేను పోటీ చేయను. ఇది పార్టీ తీసుకున్న నిర్ణయం. పార్టీ విస్తృత ప్రయోజనాల కోసం నేను ప్రస్తుతం చేస్తున్న సంస్థాగత పనులనే కొనసాగిస్తాను" అని ప్రశాంత్ కిశోర్ స్పష్టం చేశారు. తేజస్వి యాదవ్‌పై రాఘోపూర్ నుంచి పీకే పోటీ చేస్తారంటూ వస్తున్న ఊహాగానాలకు ఈ ప్రకటనతో తెరపడింది.

అయితే, ఎన్నికల బరిలో లేకపోయినా తన పోరాటం తేజస్విపైనే అని పీకే పరోక్షంగా చాటారు. అక్టోబర్ 11న తేజస్వి యాదవ్ సొంత నియోజకవర్గమైన రాఘోపూర్‌లోనే ఆయన తన ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అమేథీలో రాహుల్ గాంధీని ఎలా ఓడించారో, రాఘోపూర్‌లో తేజస్వి యాదవ్‌ను కూడా అంతకంటే గట్టిగా ఓడిస్తాం" అని శపథం చేశారు. పాట్నాకు సుమారు 50 కిలో మీటర్ల దూరంలో ఉన్న ఈ నియోజకవర్గంలో పర్యటించిన పీకేకు స్థానిక మద్దతుదారులు డప్పు వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. గ్రామాల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలతో మమేకమైన ప్రశాంత్ కిశోర్, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సరైన రోడ్లు, పాఠశాలలు, కనీస సౌకర్యాలు లేవని ప్రజలు ఫిర్యాదు చేయడంతో, ఆయన స్థానిక ఎమ్మెల్యే పనితీరును తీవ్రంగా విమర్శించారు. "కేవలం కులాన్ని చూసి తప్పుడు వ్యక్తికి ఓటు వేస్తున్నారు. మీ ఎమ్మెల్యే రెండుసార్లు ఉపముఖ్యమంత్రి అయ్యారు. ఎప్పుడైనా మీ సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లగలిగారా?" అని గ్రామస్థులను, ముఖ్యంగా మహిళలను ఉద్దేశించి ప్రశ్నించారు. చాలామంది తేజస్వి యాదవ్‌ను కలవడం కూడా సాధ్యం కాదని చెప్పడం గమనార్హం. ఈసారి తేజస్వి మరో స్థానం నుంచి కూడా పోటీ చేసే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోందని కూడా పీకే పేర్కొన్నారు.

# 'లంకల'కే జూబ్లీహిల్స్ టికెట్

- **ప్రకటించిన హైకమాండ్**
- **టికెట్ల కేటాయింపుపై వీడిన ఉత్కంఠ**
- **నిరాశలో ఆశావహులు**
- **కిషన్ రెడ్డి, టీడీపీతో సంబంధాలు కలిసొస్తాయా?**
- **ఆలస్యంగా అభ్యర్థిని ప్రకటించడం మైనస్ అవుతుందా?**

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్:**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఎవరన్న ఉత్కంఠకు తెరపడింది. కొద్దిరోజులుగా జరుగుతున్న చర్చకు పార్టీ అధిష్టానం ఫుల్ స్టాప్ పెట్టింది. జూబ్లీహిల్స్ అభ్యర్థిగా మళ్లీ లంకల దీపక్ రెడ్డికే పార్టీ అవకాశం కల్పించింది. ఈమేరకు జాతీయ నాయకత్వం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీచేసిన లంకల దీపక్ రెడ్డికే పార్టీ మళ్లీ టికెట్ కేటాయించింది. 2023 ఎన్నికల్లో 25,866 ఓట్లు లంకలకు దక్కాయి. 54,683 ఓట్లతో ఆయన మాగంటి గోపీనాథ్ చేతిలో ఓటమి చవిచూశారు. కాగా ఈ ఉప ఎన్నికలకు టికెట్ ఆశించిన పలువురు నేతల ఆశలు అడియాసలుగానే మిగిలాయి. దీంతో వారిని బుజ్జగించేందుకు పార్టీ పదవులు ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఈ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ తన సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. కాగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఈ సీటును తమ ఖాతాలోకి వేసుకుని లోకల్ బాడీ ఎన్నికలకు రూట్ క్లియర్ చేసుకోవాలనే వ్యూహంతో ఉంది. కాగా బీజేపీ నేతలు కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం తామే అని నిరూపించాలనే ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. ఈ ఉప ఎన్నికలను బీజేపీ సెమీ ఫైనల్ గా భావిస్తోంది. అందుకే ఇక్కడ గెలిచి రాబోయే జీహెచ్ఎంసీ, లోకల్ బాడీ ఎన్నికలకు రూట్ క్లియర్ చేసుకునేలా ముందుకు వెళ్లాలని ఆలోచనలో ఉంది.

జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపికపై మానిటరింగ్ కమిటీని బీజేపీ రాష్ట్ర నాయకత్వం వేసింది. ఆపై ఇటీవలే అభ్యర్థి ఎంపికకు త్రీ మెన్ కమిటీని నియమించింది. ఈ కమిటీలో మాజీ ఎమ్మెల్యే ఎం ధర్మారావు, మాజీ ఎంపీ పోతుగంటి రాములు, బీజేపీ సీనియర్ లీడర్, అడ్వకేట్ కోమల ఆంజనేయులుకు రాష్ట్ర నాయకత్వం చోటు కల్పించింది. అభ్యర్థి ఎంపికకు గాను ఈ కమిటీ పార్టీ నేతల అభిప్రాయాలను తీసుకుని రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుకు నివేదిక అందించింది. కాగా రాష్ట్ర నాయకత్వం ముగ్గురు పేర్లను ఫైనల్ చేసి హైకమాండ్ కు అందించింది. కాగా ఢిల్లీలో బీహార్ ఎన్నికల ప్రణాళికలతో పాటు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థి ఖరారు కోసం ఆదివారం పార్లమెంట్ ఎన్నికల కమిటీ సమావేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అధ్యక్షతన జరిగింది. ప్రధాని మోడీ సైతం ఈ మీటింగ్ కు హాజరయ్యారు. ఈ సమావేశంలో చర్చించి బుధవారం జాతీయ పార్టీ అభ్యర్థిని హైకమాండ్ ఖరారుచేసింది.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రేసులో ప్రధానంగా లంకల దీపక్ రెడ్డి, పారిశ్రామికవేత్త, బీజేపీ నాయకురాలు జూటూరి కీర్తిరెడ్డి మాత్రమే ఉన్నారు. ఒకరిద్దరి పేర్లు చర్చలోకి వచ్చినా ఈ టికెట్ కోసం పోటీ మాత్రం వీరిద్దరి నడుమే జరిగింది. కాగా ఆశావహులు పార్టీ పెద్దలను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేసినా వారికి నిరాశే ఎదురైంది. కాగా టికెట్ కోసం సీరియస్ గా ప్రయత్నించి భంగపడిన వారికి పార్టీలో కీలక పదవి అప్పగించి బుజ్జగించే ప్రయత్నంలో రాష్ట్ర నాయకత్వం ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇదిలా ఉండగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి ప్రచారంపై రాష్ట్ర నాయకత్వం ఇప్పటికే దిశానిర్దేశం చేసినా అభ్యర్థి తెలియక ఇన్నిరోజులు ఎవరూ ప్రచారం చేపట్టలేదు. ఎట్టకేలకు అభ్యర్థి ఫైనల్ అవ్వడంతో ఇకనైనా ప్రచారంలో జోరు పెంచుతారా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇదిలా ఉండగా జూబ్లీహిల్స్ టికెట్ ను దక్కించుకున్న దీపక్ రెడ్డి ఈ ఎన్నికల్లో అయినా గెలుపు జెండా ఎగురవేస్తారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది.

లంకల దీపక్ రెడ్డి బీజేపీలో రాకముందు టీడీపీలో తెలుగు యువత సిటీ అధ్యక్షుడిగా కొనసాగారు. ఆపై టీడీపీ స్టేట్ జనరల్ సెక్రటరీ స్థాయికి ఎదిగారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత టీడీపీ నుంచి బీజేపీలోకి వచ్చి చేరారు. బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియామకమయ్యారు. ఆపై 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసి మూడోస్థానానికి పరిమితమయ్యారు. ప్రస్తుతం పార్టీలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న ఆయనకు పార్టీ మరోసారి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అభ్యర్థిగా ప్రకటించింది.

**కలిసొచ్చే అంశాలివే..**

జూబ్లీహిల్స్ బైపోల్ లో బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డికి గత ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవం కలిసొచ్చే అవకాశంగా కనిపిస్తోంది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి అత్యంత సన్నిహితంగా దీపక్ రెడ్డి కొనసాగుతున్నారు. మరో కేంద్ర మంత్రి బండి సంజయ్.. బీజేపీ స్టేట్ చీఫ్ గా ఉన్న సమయంలోనూ ఆయనతో సన్నిహిత సంబంధాలున్నాయి. ఇంతేకాకుండా టీడీపీ అగ్రనేత చంద్రబాబుతోనూ దీపక్ రెడ్డికి ప్లస్ అయ్యే అవకాశాలున్నాయి. జూబ్లీహిల్స్ పరిధిలో ఏపీ సెటిలర్ల సంఖ్య బాగానే ఉంటుంది. దీనికి తోడు టీడీపీ కేడర్ నుంచి కూడా మంచి సపోర్ట్ లభించే అవకాశముంది.

**ప్రతికూల అంశాలు**

దీపక్ రెడ్డి స్వతహాగా మాస్ లీడర్ కాకపోవడం మైనస్ గా అయ్యే అవకాశాలున్నాయి. ఎన్నికలు లేని సమయంలో ప్రజా సమస్యలపై బలమైన పోరాటాలు చేయలేకపోవడం కూడా ఆయనకు ప్రతికూల వాతావరణాన్ని క్రియేట్ చేసే చాన్స్ ఉంది. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తప్ప మిగతా నేతలతో సరైన సంబంధాలు లేకపోవడంతో కేడర్ కలిసొస్తుందా? లేదా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 25 వేల ఓట్లు మాత్రమే వచ్చాయి. దీనికి తోడు ప్రధానంగా పార్టీ అభ్యర్థిని ఆలస్యంగా ప్రకటించడం మైనస్ అయ్యే అవకాశాలున్నాయి. ఎందుకంటే ఇతర పార్టీలు బలంగా ప్రచారంలో దూసుకు వెళ్తున్నాయి. కానీ బీజేపీ అభ్యర్థిని ఆలస్యంగా ప్రకటించడం కూడా ప్రతికూలంగా మారే చాన్స్ ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

# భారీ స్థాయిలో నామినేషన్లు.. ఇప్పటి వరకు ఎన్నంటే..?

- **మూడో రోజు 13 నామినేషన్లు దాఖలు కాగా ఇప్పటి వరకు**
- **30 మంది అభ్యర్థులు 35 నామినేషన్లు దాఖలు**
- **నియోజకవర్గంలో 3,98,982 మంది ఓటర్లు,**
- **2,07,367 పురుషులు, 1,91,530 మంది మహిళా ఓటర్లు**

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్:**




జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. మూడో రోజు 13 నామినేషన్లు దాఖలు కాగా.. ఇప్పటి వరకు 30 మంది అభ్యర్థులు 35 నామినేషన్లు దాఖలు చేశారు. నియోజకవర్గంలో 3,98,982 మంది ఓటర్లు ఉండగా.. అందులో 2,07,367 మంది పురుషులు, 1,91,530 మంది మహిళా ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ ఉప ఎన్నిక మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు 89 లక్షల రూపాయలు పట్టుకున్నామని ఎన్నికల అధికారులు వెల్లడించారు.

నామినేషన్ల దాఖలు గడువు అక్టోబర్ 21 వరకు ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వీ కర్ణన్ తెలిపారు. నామినేషన్ పత్రాల పరిశీలన అక్టోబర్ 22న జరుగుతుందని, ఉప సంహరణకు చివరి తేదీ అక్టోబర్ 24 అని వెల్లడించారు. అయితే ఈ ఉప ఎన్నికకు పోలింగ్ నవంబర్ 11న జరగనుంది. ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరగనుందని అధికారులు వెల్లడించారు. జూన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈరోజు మాగంటి సునీత బీఆర్ఎస్ నుంచి రెండు సెట్లతో నామినేషన్ వేశారు.

# గెలుపోటములు సహజం

- **ఓడిపోయిన వారికి టికెట్ ఇవ్వకూడదనే రూల్ ఏం లేదు**
- **టికెట్ ఇవ్వనోళ్లకు ఎలాంటి అన్యాయం జరగలేదు**
- **జూబ్లీహిల్స్ లో డోర్ టూ డోర్ ప్రచారం చేస్తాం**
- **టీడీపీ కేడర్ మద్దతిస్తుందని భావిస్తున్నా**
- **బీసీ రిజర్వేషన్ల బంద్ కు సంపూర్ణ మద్దతు**
- **బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు**

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్:**



ఎన్నికల్లో గెలుపోటములు సహజమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తెలిపారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక్లో డోర్ టు డోర్ ప్రచారం చేపడుతామని వివరించారు. ఓడిపోయిన వారికి టికెట్ ఇవ్వకూడదనే రూల్ ఏంలేదని ఆయన పేర్కొన్నారు. విజయం ప్రజల తీర్పుపై ఆధారపడి ఉంటుందన్నారు. అధిష్టానం అన్నీ ఆలోచించే అభ్యర్థిని ఖరారు చేసిందని రాంచందర్ రావు వివరించారు. టికెట్ ఇవ్వనోళ్లకు ఎలాంటి అన్యాయం జరగలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ చేసిన మోసాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. కాంగ్రెస్ కు అభ్యర్థులు దొరక్క ఎంఐఎం అభ్యర్థిని బరిలోకి దింపిందని, దీన్ని ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ఇకపోతే బీఆర్ఎస్ కారు పంచర్ అయ్యిందని, బ్రేకులు పోయాయని, కారు గ్యారేజీలో పడిందంటూ రాంచందర్ రావు ఎద్దేవాచేశారు. బీఆర్ఎస్ అవినీతిని ప్రజలకు వివరిస్తామన్నారు. బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరుతామన్నారు. బీసీలపై బీజేపీకి ఉన్న చిత్తశుద్ధి కాంగ్రెస్, బీఆర్ఎస్ కు లేవనేది ప్రజలకు తెలుసన్నారు. ప్రజలు అభ్యర్థిని చూడరని, పాలసీని చూస్తారని వివరించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ చేస్తున్న మోసాలే తమకు ఓట్లు తెచ్చిపెడతాయన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు ఈనెల 18న బీసీ సంఘాలు తలపెట్టిన బంద్ కు బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ తోనే తమకు పోటీ అన్నారు. టీడీపీ కేడర్ తమకు మద్దతిస్తుందని భావిస్తున్నట్లు రాంచందర్ రావు ఆశాభావం వ్యక్తంచేశారు. తొలుత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి రాంచందర్ పూలమాల వేసి నివాళులర్పించారు.

# మా అమ్మను అరెస్ట్ చేసేందుకు వచ్చారా..?

**తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 15 (సిద్దిపేట పవర్):**

కాలుష్య నియంత్రణ మండలిలో ఓఎస్డీగా పని చేస్తున్న మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్‌ను విధుల నుంచి తప్పించి రెండు రోజులు గడవక ముందే ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఇవాళ రాత్రి కొండా సురేఖ ఇంటికి టాస్క్‌ఫోర్స్ పోలీసులు సుమంత్‌ను అరెస్ట్ చేసేందుకు వెళ్లారు. అయితే, ఇంట్లోనే ఉన్న కొండా సురేఖ కుమార్తె సుస్మిత వారికి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. సుమంత్‌కు అరెస్ట్‌కు పోలీసులు సరైన కారణాలు చెప్పడం లేదని ఫైర్ అయ్యారు. తమ ఇంటికి ఎందుకు వచ్చారని, లేకపోతే మా అమ్మను అరెస్ట్ చేసేందుకు వచ్చారా? అని పోలీసులను ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి నమ్మకంగా ఉండటం తప్పా.. అని ప్రశ్నించారు.

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో డెక్కన్ సిమెంట్ కంపెనీ ఫైల్ విషయంలో ఓ వ్యక్తికి పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో రివాల్వర్ పెట్టి సుమంత్ బెదిరించినట్లుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫిర్యాదు చేశారంటూ టాస్క్‌ఫోర్స్ పోలీసులు చెప్పారని పేర్కొన్నారు. ఇదే విషయంలో తాము మంత్రి ఉత్తమ్‌కు ఫోన్ చేస్తే.. తాను ఎలాంటి కంప్లైంట్ ఇవ్వలేదని చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై రాహుల్ గాంధీ, ప్రభుత్వ పెద్దలు స్పీచులు దంచుతున్నారని, కానీ మా అమ్మపై.. బీసీ బిడ్డ అని కూడా చూడకుండా అందరూ కుట్రలు చేస్తున్నారని కామెంట్ చేశారు. ఈ మొత్తం ఎపిసోడ్‌లో వేం నరేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇన్వాల్‌మెంట్ ఉందని సుస్మిత సంచలన ఆరోపణలు చేశారు. అయితే, ఇంట్లో టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఉండగానే.. కొండా సురేఖ తన కారులో సుమంత్‌ను వెంట పెట్టుకుని మంత్రి పొన్నం ప్రభాకర్ ఇంటికి వెళ్లిపోవడం కొసమెరుపు.

# ఈనెల 22న హైదరాబాద్‌లో దళితుల ఆత్మగౌరవ భారీ ర్యాలీ:మంద కృష్ణ మాదిగ

**సికింద్రాబాద్, అక్టోబర్ 15 (సిద్దిపేట పవర్):**




సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయి మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, ఈ నెల 22న హైదరాబాద్‌లో దళితుల ఆత్మగౌరవ భారీ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ప్రకటించారు. హైదరాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మరియు అనుబంధ సంఘాల అత్యవసర కార్యవర్గ సమావేశం సీతాఫలమండి ఆర్.ఎం.కె.బ్యాంక్వెట్ హాల్‌లో జిల్లా ఇన్‌చార్జి ఇంజం వెంకటస్వామి మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ..సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయి మీద దాడి దళితుల హృదయాలను గాయపరిచింది. ఆయన దళితుడిగా ఉన్నందునే కొంతమంది దళిత వ్యతిరేకులు ఈ దాడికి పాల్పడ్డారు. గవాయి స్థానంలో ఉన్నత వర్గాలకు చెందిన న్యాయమూర్తి ఉన్నా ఈ దాడి జరిగి ఉండేది కాదు. ఇది కేవలం వ్యక్తిపై కాదు రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై, దళితుల ఆత్మగౌరవంపై దాడి అని మండిపడ్డారు. అటువంటి దళిత వ్యతిరేక శక్తుల కుట్రలకు ప్రతిస్పందనగా, ఈ నెల 22న ఛలో హైదరాబాద్ – దళితుల ఆత్మగౌరవ ర్యాలీని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ర్యాలీ విజయవంతం చేయడానికి తెలంగాణ నలుమూలల నుండి దళితులు, పీడితులు, ప్రజాస్వామిక వాదులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా. గోవింద్ నరేష్ మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగ, డా. సోమశేఖర్ మాదిగ, టి.వి. నరసింహారావు మాదిగ, డప్పు మల్లికార్జున్ మాదిగ, ఇటుక శ్రీకిషన్ మాదిగ, రఘుల ఉపేంద్ మాదిగ, సందె కార్తిక్ మాదిగ, కొమ్ము శేఖర్ మాదిగ, జలపాల మహేష్ మాదిగ, కొండ్రుపల్లి శివ మాదిగ, మునిరాతి రామకృష్ణ మాదిగ, కండె రాము మాదిగ, వనము నర్సింగ్ రావు మాదిగ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలకై పోరాటం

- జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మామిడ్యాల రామ్మోహన్

**సిద్దిపేట పవర్ గజ్వేల్ ప్రతినిధి:**



తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం 2025 26 సంవత్సరపు ఎన్నికలు బుధవారం ఎన్నికల అధికారి సిహెచ్. నరసింహులు ఆధ్వర్యంలో జరిగినాయి. హోరాహోరీ పోటీలో జరిగినాయి. అధ్యక్షులు: మామిడ్యాల రామ్మోహన్, సిద్దిపేట మిషన్ భగీరథ డిపార్ట్మెంట్, అసోసియేట్ ప్రెసిడెంట్ చెబర్తి నర్సింలు ఉపాధ్యక్షులు వీరబత్తిని జమున రాణి, ఆర్. రాంభాస్కర్ పోగుల రాజు, లగిశెట్టి రాజు ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్ గజ్వేల్ హెల్త్ డిపార్ట్మెంట్. సహాయ కార్యదర్శి భాగ్యలక్ష్మి కె, ఎల్. శివరామకృష్ణ పాము సందీప్. కోశాధికారి రచ్చ రమేష్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల సత్యనారాయణ నూతి రమేష్ ప్రచార కార్యదర్శి ఏనుగుపట్ల రాజేంద్రప్రసాద్. ఆఫీసు సెక్రటరీ దండే అజయ్ ఈ సీ మెంబర్స్ పాశికంటి, వాణి రచ్చ దేవేందర్. వడ్లకొండ ప్రసాద్ బుల్లి మల్లేశం దూడం వేణు తాళ్ల మల్లేశం వీరిని ఉద్దేశించి నూతనంగా ఎన్నికైన సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మామిడ్యాల రామ్మోహన్ పద్మశాలి ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీలు జిల్లాలో వివిధ హోదాలో, వివిధ డిపార్ట్మెంట్లలో పనిచేయుచున్నారు. వారందరికీ ఐకమత్య కోసం, వారి సమస్యలను పరిష్కారం కోసం మేమంతా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ ఎన్నికలలో రెండోసారి కూడా మమ్ములను గెలిపించుకున్నందుకు మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. మేము ఎల్లప్పుడూ ఉద్యోగులకు అండగా ఉండి పోరాడుతామన్నారు. వధూవరుల పరిచయ వేదిక ద్వారా పెండ్లి సంబంధాల కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసినాము అన్నారు. పెండ్లి సంబంధాలు ఏమైనా ఉంటే "వాట్సాప్ గ్రూప్" ద్వారా బయోడేటా, ఫోటో పంపించమన్నారు. ఉద్యోగస్తుల అందరికీ "గ్రూప్ ఇన్సూరెన్స్" చేపిస్తామని, కొత్త సభ్యత్వం కార్యక్రమం చేపడతామని తాత్కాలిక ఉద్యోగులను కూడా మన సంఘంలో సభ్యత్వం ఇచ్చి సంఘములో భాగస్వామ్యులను చేస్తామన్నారు.సంఘ పటిష్టత కోసం కృషి చేస్తామన్నారు.



## పోరుబాట వదిలి.. సొంతింటి దారి..!

**చేర్యాల, అక్టోబర్ 15 (సిద్దిపేట పవర్)**

సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట మండలం కూటిగల్ గ్రామానికి చెందిన మాజీ మావోయిస్టు కొంకటి వెంకటయ్య DGP శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. అయితే, మంగళవారం రాత్రి 35 ఏళ్ల తరువాత తన స్వగ్రామమైన కూటిగల్ చేరుకున్నాడు. కుటుంబ సభ్యులను కలిసిన వెంకటయ్య భావోద్వేగానికి గురై కన్నీటి పర్యంతమయ్యారు. అనారోగ్య సమస్యలతో లొంగిపోయి కుటుంబంతో శేష జీవితం గడిపేందుకు వచ్చినట్లు తెలిపాడు.



## పోలీస్ కమేమొరేషన్ డే సందర్భంగా అవేర్నెస్

- పాల్గొన్న శ్రీ బాలాజీ హై స్కూల్ విద్యార్థులు

**సికింద్రాబాద్, అక్టోబర్ 15 ( సిద్దిపేట పవర్ ):**


సికింద్రాబాద్ వారాసిగూడ లోని చిలకలగూడ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో బుధవారం శ్రీ బాలాజీ హైస్కూల్ విద్యార్థులకు పోలీస్ కమేమొరేషన్ డే సందర్భంగా విద్యార్థులకు పలు అంశాలపై అవేర్నెస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబర్ నేరాలు, డ్రగ్స్ ప్రమాదాలు, ఈవ్ టీజింగ్, నిరాశ, ఆత్మహత్యల సమస్యలు, అలాగే డయల్ 1930 సైబర్ క్రైమ్ హెల్ప్లైన్, డయల్ 100 ఎమర్జెన్సీ కాల్ వినియోగం, సమాజంలో విద్యార్థుల పాత్ర వంటి అంశాలపై వివరించారు. కార్యక్రమంలో చిలకలగూడ ఏసిపి శశాంక్ రెడ్డి, ఇన్స్పెక్టర్ మాధుసూదన్ రెడ్డి, ఎస్ఐ లు టీసుధాకర్, కే.రామచంద్ర రెడ్డి బాలాజీ హైస్కూల్ కరస్పాండెంట్ ఎం. సుదేశ్, బోధన సిబ్బంది పాల్గొన్నారు.



## దుబ్బాకప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్

- ఓవరియన్ మాస్ గడ్డను తొలగించిన వైద్యులు

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్అక్టోబర్ 15. ప్రతినిధి**



గత సంవత్సర కాలం నుండి కడుపు నొప్పితో బాధపడుతన్న మహారాష్ట లోని నాందేడ్ కు చెందిన 30సంవత్సరాల జయ అనే మహిళ ప్రైవేట్ ఆసుపత్రులు తిరుగుతే డబ్బులు ఖర్చు అవుతాయని, వాళ్ళ బంధువుల సూచన మేరకు మూడు రోజుల క్రితం దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ ను కలవగా వైద్య పరీక్షల అనంతరం బుధవారం జయ కు ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఆపరేషన్ చేసి15 సెంటిమిటర్ల ఓవరియన్ మాస్ గడ్డను (సుమారు 4 కిలోల వందగ్రాములు) తొలగించడం జరిగింది. ప్రస్తుతం పెషేంట్ ఆరోగ్యం నిలకడగా ఉందని సూపర్ ఇండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ తెలిపారు.






## ఇటీవలే మరణించిన పాటి నర్సింలు కుటుంబాన్ని పరామర్శించిన అఖిలరాజు ఫౌండేషన్

**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి అక్టోబర్ 15**

సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం పరిధిలోని అల్వాల గ్రామంలో పాటి నర్సింలు (32) ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారికి ఇద్దరు కూతుర్లు హిమత (5), ప్రిన్సి (2), కలరు వారి కుటుంబానికి అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తౌడ సత్యనారాయణ 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల తాజా మాజీ సర్పంచ్ కిష్టయ్య, అఖిల రాజ్ ఫౌండేషన్ సభ్యులు సాయిలు, నాగరాజు, అస్క స్వామి, నానం అశోక్, నీరటి బాబు, నానం రాజయ్య, పాటి రాజు, నిమ్మ రాజయ్య, చికోడు బండ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.





## బదిలీపై వెల్లిన దుబ్బాక బస్ డిపో మేనేజర్...

దుబ్బాకలో డిపో మేనేజర్ గా పనిచేస్తున్న రఘు బదిలీపై వెళ్లిపోయారు. ఈ సందర్భంగా దుబ్బాక బస్సు డిపోలో ఆయనకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు బస్సు డిపో సిబ్బంది శాలువాతో సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక డిపో బస్సు డ్రైవర్లు కండక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.






## బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్ ను కలిసిన బీఎస్పీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్

**సిద్దిపేట పవర్ సిద్దిపేట అక్టోబర్ 15**

బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో భాగంగా బుధవారం రోజున హైదరాబాదు లోని బీఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్ ను బీఎస్పీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థలు ఎంపీటీసీ జడ్పీటీసీలలో బీఎస్పీ పార్టీ సిద్దిపేట జిల్లాలో అధిక సంఖ్యలో గెలవాలని దానికి ఇప్పటినుండే ప్రణాళికలు సిద్ధం చేస్తూ పార్టీని ముందుకు తీసుకుపోతూ జిల్లాలోని ఎక్కువ స్థానాలను కైవసం చేసుకోవాలని ఈ సందర్భంగా బిఎస్పి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ కు సూచించాడు. జిల్లాలో పార్టీ బలోపేతం చేయాలని ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలని సందర్భంగా ఆయన సూచించాడు. ఈ కార్యక్రమంలో జాతీయ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్సీ అత్తార్ సింగ్ రావు సెంట్రల్ కోఆర్డినేటర్ సురేష్ ఆర్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కోఆర్డినేటర్ బాలయ్య స్టేట్ కోఆర్డినేటర్ నిసాని రామచంద్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి నాయకులు పంగా బాబు చిట్యాల శ్రీనివాస్ కొండపలకల సంపత్ పాల్గొన్నారు.



## చిన్నారి వివేక్ మృతి నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

**నంగునూరు, అక్టోబర్ 15 (సిద్దిపేట పవర్)**


సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని జిల్లెలగడ్డ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో గత వారం రోజుల క్రితం జరిగిన నంగునూరు గ్రామానికి చెందిన చిన్నారి వివేక్ హత్యలో ఇంతవరకు ఎలాంటి పురోగతి లేదు, దళిత బడుగు బలహీన వర్గాలకు ఈ ప్రభుత్వంలో సరైన న్యాయం లేదని ఈ సంఘటనతో నిరూపితమైందని మంత్రిగారి సొంత నియోజకవర్గంలో ఎవరి ప్రమేయంతో ఇప్పటివరకు ఒకరి పైన కూడా కేసు పెట్టకుండా, ఎలాంటి చర్యలు లేకుండా నిమ్మకు నీరెత్తినట్టు ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. గత ప్రభుత్వంలో ఉత్తమ విద్యాలయాలుగా వెలుగొందిన సోషల్ వెల్ఫేర్ స్కూల్లు జాతీయ స్థాయి యూనివర్సిటీ లలో మెడిసిన్, ఇంజనీరింగ్ సీట్లు అందించిన సోషల్ వెల్ఫేర్ స్కూళ్లను నేడు స్మశానవాటికల్లా తయారు చేస్తు పేదల విద్యాలయాలను నిర్వీర్యం చేస్తుంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, చిన్నారి వివేక్ హత్య మిస్టరీని వెంటనే చేదించి నిందితులను అరెస్ట్ చేసి శిక్షించాలని, లేనిచో స్థానిక మంత్రి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాము లేదంటే బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో అన్ని విద్యార్థి సంఘాలతో కలెక్టరేట్ ముట్టడి చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి మండల కో ఆర్డినేటర్ తప్పేట పర్శరాములు, బిఆర్ఎస్వి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, బిఆర్ఎస్వి మండల నాయకులు దేవులపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మల్లారెడ్డిపల్లి లో నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు

**సిద్దిపేట పవర్ గజ్వేల్ ప్రతినిధి :**

వర్గల్ మండలం మల్లారెడ్డి పల్లిలోని ఎర్రవల్లి శ్రీనివాసరెడ్డి నూతన గృహప్రవేశానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్మీయ మిత్రుడు శ్రీనివాస్ రెడ్డి గృహ ప్రవేషానికి రావడం చాలా ఆనందంగా ఉందని, శ్రీనివాస్ రెడ్డి కుటుంబీకులు చూపిన మర్యాద, ప్రేమానురాగాలు ఎప్పటికీ మరువలేనని తెలిపారు. ఈ కార్యమనికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మహిపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రఘువర్ధర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు విజయ్, ఆత్మకమిటి డైరెక్టర్ మల్లా రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయిని యాదగిరి, న్యాలమడుగు హనుమంత రెడ్డి, రాచమల్ల బంగారు రెడ్డి, మజీద్ పల్లి చెన్నయ్య, ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, మనోహరాబాద్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి, కాళ్లకల్ నాగరాజు, మత్త సాయికుమార్, జనార్దన్ రెడ్డి, పిట్ల కృష్ణ, శ్రవణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కుటుంబ సభ్యులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.



## ఆడబిడ్డ ఏడుపు మీద రాజకీయాలు తగవు

- **BRSమహిళా నాయకురాలు పచ్చిమడ్ల మానస గౌడ్**

**చేర్యాల, అక్టోబర్ 15 (సిద్దిపేట పవర్)**

జూబ్లిహిల్స్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత మీద కాంగ్రెస్ మంత్రులు చేసిన వ్యాఖ్యలు సరికావు అని మహిళా నాయకురాలు పచ్చిమడ్ల మానస తెలిపారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక భార్య తన చనిపోయిన భర్త ను తలచుకొని ఏడవడం కూడా తప్పేనా అని, దానిని కూడా రాజకీయం చేస్తారా అని ప్రశ్నించారు..కాంగ్రెస్ మంత్రులు ఇప్పటికీ అయిన వారు ఏం చేశారో చెప్పుకొని జూబ్లిహిల్స్ లో ప్రచారం చేసుకోండి కానీ, మహిళా అభ్యర్థులను కించపరిచే విధంగా మాట్లాడొద్దు అని కాంగ్రెస్ మంత్రులను మానస హెచ్చరించారు..



## ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే తగిన చర్యలు తప్పవు

- **రాజగోపాల్పేట పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు**
- **వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి - ఎస్ఐ వివేక్**

**నంగునూరు, అక్టోబర్15 (సిద్దిపేట పవర్)**

నంగునూరు మండలంలోని రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ముంద్రాయి గ్రామం వద్ద పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని కొంతమంది వాహనదారులపై కేసులు నమోదు చేసి, వారికి చట్టపరమైన వివరాలతో పాటు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వివేక్ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, హెల్మెట్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం వంటి అంశాల్లో నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు.




## ఉద్యోగుల సమస్యలకై పోరాటం

- **జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మామిడ్యాల రామ్మోహన్**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ ప్రతినిధి:**

తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం 2025 26 సంవత్సరపు ఎన్నికలు బుధవారం ఎన్నికల అధికారి సిహెచ్. నరసింహులు ఆధ్వర్యంలో జరిగినాయి. హోరాహోరీ పోటీలో జరిగినాయి. అధ్యక్షులు: మామిడ్యాల రామ్మోహన్, సిద్దిపేట మిషన్ భగీరథ డిపార్ట్మెంట్,అసోసియేట్ ప్రెసిడెంట్ చెబర్తి నర్సింలు ఉపాధ్యక్షులు వీరబత్తిని జమున రాణి, ఆర్. రాంభాస్కర్ పోగుల రాజు,లగిశెట్టి రాజు ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్ గజ్వేల్ హెల్త్ డిపార్ట్మెంట్. సహాయ కార్యదర్శి భాగ్యలక్ష్మి కె, ఎల్. శివరామకృష్ణ పాము సందీప్. కోశాధికారి రచ్చ రమేష్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల సత్యనారాయణ నూతి రమేష్ ప్రచార కార్యదర్శి ఏనుగుపట్ల రాజేంద్రప్రసాద్. ఆఫీసు సెక్రటరీ దండే అజయ్ ఈ సీ మెంబర్స్ పాశికంటి, వాణి రచ్చ దేవేందర్. వడ్లకొండప్రసాద్బుల్లిమల్లేశందూడంవేణు తాళ్ల మల్లేశం వీరిని ఉద్దేశించి నూతనంగా ఎన్నికైన సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మామిడ్యాల రామ్మోహన్ పద్మశాలి ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీలు జిల్లాలో వివిధ హోదాలో, వివిధ డిపార్ట్మెంట్లలో పనిచేయుచున్నారు. వారందరికీ ఐకమత్య కోసం, వారి సమస్యలను పరిష్కారం కోసం మేమంతా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ ఎన్నికలలో రెండోసారి కూడా మమ్ములను గెలిపించుకున్నందుకు మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. మేము ఎల్లప్పుడూ ఉద్యోగులకు అండగా ఉండి పోరాడుతామన్నారు. వధూవరుల పరిచయ వేదిక ద్వారా పెండ్లి సంబంధాల కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసినాము అన్నారు. పెండ్లి సంబంధాలు ఏమైనా ఉంటే "వాట్సాప్ గ్రూప్" ద్వారా బయోడేటా, ఫోటో పంపించమన్నారు. ఉద్యోగస్తుల అందరికీ "గ్రూప్ ఇన్సూరెన్స్" చేపిస్తామని, కొత్త సభ్యత్వం కార్యక్రమం చేపడతామని తాత్కాలిక ఉద్యోగులను కూడా మన సంఘంలో సభ్యత్వం ఇచ్చి సంఘములో భాగస్వామ్యులను చేస్తామన్నారు.సంఘ పటిష్టత కోసం కృషి చేస్తామన్నారు.





## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీ ఆర్ యస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ కు మద్దత్తు ప్రచారం చేసిన బీ ఆర్ యస్ నాయకులు

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కి మద్దతు తెలుపుతూ ఎర్రగడ్డ డివిజన్లోని రాజీవ్ నగర్ లో కారు గుర్తుకు ఓటు వేయాలని మాగంటి సునీతమ్మ కి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఎమ్మెల్సీ యాదవ రెడ్డి. ఈ కార్యక్రమం లో గజ్వేల్ మాజీ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మునిసిపల్ కౌన్సిల్లు చందు కనకయ్య మాజీ కోఅప్షన్ సభ్యులు ఇక్బాల్ మాజీ ఎంపీటీసీ కొత్త కవిత శ్రీనివాస్ బీ ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి రెడ్డి బాలరాజు పి గణేష్ అలీమ్ బీ ఆర్ యస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పల మహా పాదయాత్ర ప్రారంభం...

- **1440 కిలోమీటర్ల దూరం..**
- **5 రాష్ట్రాల మీదుగా ప్రయాణం...**
- **అయ్యప్ప శరణు ఘోషతో ఉత్సవం..**
- **దారి పొడుగునా భక్తుల నీరాజనం..**

**సిద్దిపేట అక్టోబర్ 15**




అయ్యప్ప శరణు ఘోషల మధ్య సిద్దిపేట నుంచి శబరిమలై వరకు అయ్యప్పల మహా పాదయాత్ర బుధవారం సిద్దిపేటలో ప్రారంభమైంది. జిల్లా కేంద్రంలోని కోటిలింగేశ్వర స్వామి దేవాలయంలో సాయంత్రం సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల జెండా ఊపి పాదయాత్ర ప్రారంభించారు. విభిన్న వేషధారణలతో కళాకారులు, మంగళ వాయిద్యాలతో, డప్పుల మోతలతో, అయ్యప్ప నామస్మరణతో అంగరంగ వైభవంగా మహా పాదయాత్ర ప్రారంభమైనది. మహా పాదయాత్రకు భక్తులు అడుగడుగునా నీరాజనం పలికారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. దాతలు బియ్యము, పప్పులు, కూరగాయలు, అటుకులు, మురుమురాలు, చిప్స్ మొదలగు వివిధ రకాల ఆహార సామాగ్రిని స్వచ్ఛందంగా, భక్తితో సమర్పించి అయ్యప్ప స్వాముల ఆశీస్సులు అందుకున్నారు. శ్రీ అఖిల అయ్యప్ప శబరిమలై ట్రస్ట్, సిద్దిపేట కోటిలింగాల అయ్యప్ప సన్నిధానం ల ఆధ్వర్యంలో ప్రారంభమైన మహా పాదయాత్రలో వివిధ ప్రాంతాల నుంచి 120 మంది అయ్యప్ప స్వాములు ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ , కర్ణాటక , తమిళనాడుల మీదుగా కేరళ రాష్ట్రం లోకి ప్రవేశించిన అయ్యప్ప పాదయాత్రికులు 1440 కిలోమీటర్ల దూరం ప్రయాణించవలసి వస్తుంది. నవంబర్ 26 న మహా పాదయాత్ర ముగుస్తుంది ఈ పాదయాత్రలో పాల్గొన్న వారు నేరుగా శబరిమలైలోని 18 మెట్లను అధిరోహించి స్వామిని దర్శించుకునే అవకాశం కలుగుతుంది. మహా పాదయాత్రలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, వివిధ రకాల వృత్తుల అయ్యప్ప మాలదారులు ఉన్నారు. వీరి వెంట దాతలు సమకూర్చిన వివిధ రకాల వస్తువులతోపాటు అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి ఒక కారు కూడా ఉంటుంది. ప్రతిరోజు ఉదయం 3 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 వరకు , ఆ తర్వాత సాయంత్రం నాలుగు గంటల నుంచి 7 గంటల వరకు మహా పాదయాత్ర జరుగుతుంది. ప్రతిరోజు సుమారు 32 కిలోమీటర్ల ప్రయాణం సాగుతుంది. నిర్దేశించుకున్న కేంద్రాల వద్ద అయ్యప్ప స్వాములు బిక్ష తీసుకుంటారు. పూజలు చేసుకుంటారు. నిద్రపోతారు. ఈ పాదయాత్రలో 20 సంవత్సరాలు నుంచి 70 సంవత్సరాల మధ్య వయస్కులైన వివిధ వర్గాల వారు ఉన్నారు. ప్రతిరోజు ఉదయం అంబలి లేదా తేనీరు, మధ్యాహ్నం బిక్ష, సాయంత్రం అల్పాహారం ఉంటుంది.

**కోట్ల జప పుణ్యం..మహా పాదయాత్ర లక్ష్యం..**

ఈ సందర్భంగా బుధవారం మహా పాదయాత్ర సారధులు గడప నాగరాజు స్వామి, మధుసూదన్ రెడ్డి స్వామి, యాదవ రెడ్డి స్వామి తదితరులు మీడియాతో మాట్లాడుతూ మహా పాదయాత్ర వల్ల లక్షల కోట్ల జపం, అయ్యప్ప నామస్మరణం జరుగుతుందని తెలిపారు. పాదయాత్రలో పాల్గొన్న అయ్యప్ప స్వాములకు ఆరోగ్యం ,ధైర్యము, విశ్వాసం లభిస్తాయని చెప్పారు. కోరిన కోరికలు , మొక్కులు తీరిన అయ్యప్ప స్వాములు ఉత్సాహంగా మహా పాదయాత్రలో పాల్గొంటారని తెలిపారు. సహకారం, సమన్వయం, ఆధ్యాత్మికం స్వాములను ఒక్కటిగా చేస్తుందని తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో అడుగడుగునా అన్ని వర్గాల ప్రజలు భజనలతో స్వాగతం పలికి , పండ్లు, అల్పాహారాలు, బిక్షలు అందించి ఆశీస్సులు పొందుతారని తెలిపారు. ముఖ్యంగా చివరి రోజు శబరిమలై సమీపంలోని పులిమేడు గుట్టల్లో 12 కిలోమీటర్ల పాదయాత్ర ప్రతికూల , ప్రమాదకర పరిస్థితులలో సాగుతుందని తెలిపారు. అయ్యప్ప ఆశీస్సులతో , ప్రజల సహకారంతో ఈ పాదయాత్ర విజయవంతంగా కొన్ని సంవత్సరాలు నుంచి సాగుతుందని తెలిపారు.

## తాము బీసీలకు వ్యతిరేకం కాదు..

- **బీసీల 42 శాతం రిజర్వేషన్లతో గ్రామీణ ప్రాంతాల ప్రజల మధ్య చిచ్చు..**
- **రాజ్యాంగ బద్దంగా నిర్ణయాలు తీసుకోవాలి వెంటనే రెడ్డి కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలి**
- **సికింద్రాబాద్ లో రాష్ట్ర రెడ్డి జేఏసీ సమావేశం**

**సికింద్రాబాద్, అక్టోబర్ 15 ( సిద్దిపేట పవర్ ) :**

సికింద్రాబాద్ లో బుధవారం తెలంగాణ రాష్ట్ర రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ కేటాయించడం మూలంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజల మధ్య చిచ్చు పెట్టినట్లు అయిందని రాష్ట్ర రెడ్డి జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు అప్పమ్మ గారి రాంరెడ్డి అన్నారు . ఓటు బ్యాంకు రాజకీయం కోసమే తెలంగాణలోని రాజకీయ పార్టీలు ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా చేస్తున్న చర్యలను వ్యతిరేకించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో పిటిషన్ వేయగా బీసీ రిజర్వేషన్లకు తాము వ్యతిరేకంగా ఉన్నట్లు జరుగుతున్న ప్రచారం పట్ల ఆయన స్పష్టత ఇచ్చారు. బీసీ రిజర్వేషన్లకు, బీసీ కులాలకు తాము ఎప్పుడు వ్యతిరేకం కాదని, రాజ్యాంగబద్ధంగా చట్టపరంగా నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వానికి ప్రతిపక్షాలకు కనువిప్పు కలగాలని ఉద్దేశంతోనే కోర్టును ఆశ్రయించామని ఆ అంశాన్ని సైతం రాజకీయ పార్టీలు రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు. దేశంలోనే మహారాష్ట్రలో రాజ్యాంగానికి విరుద్ధంగా సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా జరిగిన ఎన్నికల మూలంగా ప్రజలు నష్టపోయారని అన్నారు. రాజ్యాంగానికి,సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుకు తాము కట్టుబడి ఉంటామని వెల్లడించారు. రెడ్డి సామాజిక వర్గ సంక్షేమం కోసం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీని నెరవేర్చాలని, వెంటనే రెడ్డి కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర రెడ్డి జేఏసీ ప్రతినిధులు పాల్గొన్నారు.




## జగదేవపూర్ మండల విద్యాధికారి సైదులుకు మండల పి ఆర్ టి యూ సంఘం ఘన సన్మానం

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సైదులు పి ఆర్ టి యు టి ఎస్ జగదేవపూర్ మండల శాఖ అధ్యక్షులు చిలుకూరి వెంకట్రాం రెడ్డి ప్రధాన కార్యదర్శి రాత్లావత్ బొద్దు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర సీనియర్ నాయకులు పెద్దలు పిన్నింటి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వంగ శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, రఘురాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి యల్ యఫ్ యల్ ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్ రావు మండల అసోసియేట్ అధ్యక్షులు నగేష్, ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి కార్యదర్శి రంజిత్ కుమార్ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి నర్సింలు షకీరా బేగం తదితరులు పాల్గొన్నారు.

